


కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:

పి.చిన్నపరెడ్డి M.Sc.,

నిర్మాత:

బి.ఇన్నారెడ్డి M.Sc.,

తారాగణం

చంద్రకళ, రాజసులోచన, జయకుమారి, జానకి, సత్య
నారాయణ, చంద్రమోహన్, ఆర్జా జనార్ధనరావు,
రావు గోపాలరావు, నల్లరామ్మూర్తి, కె. కె. శర్మ,
మరియు నూతన నటుడు ప్రకాష్

అతిథి నటుడు : ధూళిపాళ

సాంకేతిక నిపుణులు

మాటలు	మోదుకూరి జాన్సన్ B.A., B.L.,
పాటలు	ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, మోహన్ గాంధి
ప్రెస్ పబ్లిసిటీ	నవరంగ్ పబ్లిసిటీస్
పబ్లిసిటి డిజైన్స్	ఈశ్వర్, గీతా, చిత్రకళ
స్టిల్స్	శ్యాంకుమార్
కాస్ట్యూమ్స్	బాలకృష్ణ
ప్రొడక్షన్ మేనేజర్స్	జి. గన్నయ్య, కె. నరశింహారావు
సహాయ దర్శకులు	రాజానందరెడ్డి, బుచ్చిరెడ్డి B.Sc., రామారావు
ఆపరేటివ్ కెమెరామెన్	యస్. ఆర్. కె. మూర్తి
సహకార దర్శకుడు	అన్నె మోహన్ గాంధి B.Sc.
కళ	వి. సూరన్న B.A.
కూర్పు	వి. అంకిరెడ్డి
సంగీతం	అశ్వద్ధామ
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	కె. సుఖదేవ్
నిర్మాత	బి. ఇన్నారెడ్డి M.Sc.,
కథ, చిత్రానుకరణ, దర్శకత్వం	పి. చిన్నప్పరెడ్డి M.Sc.,
సోల్ డిస్ట్రిబ్యూటర్స్	విశ్వనాధ్ ఎంటర్ ప్రైజెస్
విడుదల	త్వరలో



జ్యోతి : నవమాసాలు మోసి జన్మయిచ్చిన తల్లిని కన్నుతెరవక ముందే దూరం చేసుకున్నాను. "నాన్నా!" అని పిలిస్తే "అమ్మా!" అంటూ అక్కున చేర్చుకోలేని కన్న తండ్రి మాటా పలుకూ లేకుండా జీవచ్ఛవంలా మంచం మీద వున్నాడు. హు! సవతితల్లి సేవలో నా కన్నీటిని నేనే త్రాగుతూ జీవితాన్ని గడుపు తున్నాను. ప్రకాష్‌తో కలిగిన నా పరిచయం పెరిగి చిగురించింది. అతడు నాపై చూపే ఆప్యాయతకు కన్నీళ్ళు పొంగి వచ్చాయి. గుండెలోతుల్లో అనుకోని ఆప్యాయతా ఎదురుచూడని మమతాను రాగాలు పండితే కన్నీళ్ళు వాటంతటవే రావా మరి? కాని నా తల్లిని పురిట్లోనే నా సవతి తల్లి దురాశతో విషమిచ్చి చంపిందని తెలియగానే సహించలేక పోయాను........పిన్ని పద్మావతి పన్నిన సాలెగూటిలో నేను, నా తండ్రి పురుగులమైపోయాము.



<u>ప్రకాష్ :</u> నేనొక పోలీసు అధికారిని. నేనీస్థితికి రావటానికి ముఖ్య కారకులు జమీందారు మాధవరావుగారు. కృతజ్ఞతగా వారిని పలకరించటానికి వెళ్ళిన నేను, వారి నుండి ఆశీర్వాదాన్ని పొందలేని దురదృష్టవంతుడినయ్యాను. తన యింట్లోనే బందీయై, కదలలేని, మాట్లాడలేని ఆయన దీనస్థితి చూస్తుంటే, నా మనస్సేదోలా అయిపోయింది. ఏదో చెప్పాలనే ఆయన తపన, కాని ఏమీ చెప్పలేక ఆయన కార్చే కన్నీళ్ల వెనుక, ఏదో రహస్యం అణగారి వుందని తెలుసుకున్నాను. ఆ రహస్యాన్ని చేధించి మాధవరావుగారి పట్ల నా రుణాన్ని తీర్చుకోవడానికి, ఆ పద్మవ్యూహంలో అడుగుపెట్టాను. నా తల్లి నన్ను ఆ పద్మవ్యూహంలో అభిమన్యుడివి కావొద్దని, విజయుడవై తిరిగి రమ్మని ఆశీర్వదించి పంపింది.



మాధవరావు : లేక లేక నా భార్య గర్భం ధరించింది. కాని దేవుడు పచ్చగా సాగే మా సంసారాన్ని చూడలేక, నా లలితను దూరం చేశాడు. కాని ఈ లోకంలో తన తీపి గురుతుగా నా లలిత మిగిల్చి పోయింది నా బిడ్డ జ్యోతినే. విధికి తలవంచి నర్సుగా వచ్చిన పద్మావతిని యిల్లాలిని చేసుకున్నాను. కాని ఆమె పన్నినవలలో చిక్కుకొని, జీవఛ్ఛవంలా మారిపోయాను. ఎన్నో లక్షలకు వారసురాలైన నా కూతురు, నాకళ్ళ ముందే కడుపునిండా తినడానికి నోచుకోలేని పనిమనిషిలా, ఊడిగం చేస్తుంటే వారించలేక పోయాను. ఈ పద్మావతి పన్నిన పద్మవ్యూహంలో, నేను, నా బిడ్డ బలికావల్సిందేనా? మమ్ములను రక్షించే దిక్కులేదా? అంటూ నాలో నేను వగచాను.

"ఈ పద్మవ్యూహంలో"
మరికొన్ని పాత్రలు



పద్మావతి : లక్షాధికారి భార్యకు సపర్యలు చెయ్యటానికి నర్సుగా ఆ యింటో ప్రవేశించి, ప్రియుడు సీతాపతితో కలసి ఒక పన్నాగం పన్నింది పద్మావతి. మాధవరావు భార్య లలితను బిడ్డను ప్రసవించిన మరుక్షణంలోనే మరో కంటికి తెలియకుండా అంతం చేసింది. మాయోపాయంతో మాధవరావును వివాహమాడి ప్రాణం తీయకుండా జీవఛ్ఛవాన్ని చేసింది. తాను పన్నిన ఆ వ్యూహంలో తండ్రీ కూతుళ్ళను ఆడించింది. మరి పర్యవసానం.?



అంజి : తోకలేని ఈ ఆంజనేయులు, పద్మావతి ముద్దుల తమ్ముడు. అందుబాటులో అనుకున్నప్పుడల్లా డబ్బు అందుతూవుంటే అలవాటుకు కొదవుంటుందా! అలవడాల్సిన అన్ని దురలవాట్లు అలవడ్డాయి! తాగిన మైకంలో మేనకోడలు జ్యోతిని చూసి డాన్సర్ జయ అని భ్రమపడ్డాడు. మీద పడ్డాడు. మరునాటి నుండి జ్యోతి మాయమైంది. తన కారణంగానే యిల్లువిడిచి వెళ్ళిందని కొంచెం బాధపడ్డాడు. కాని నేనే జ్యోతినంటూ ఆ పోలికలేవున్న మరో అమ్మాయి ప్రవేశించింది. కాని మొదట్లో పిల్లిలావుండే జ్యోతి ఒక్కసారి పులిలా మారేటప్పటికి ఈమె జ్యోతి కాదని అనుమానం వేసింది, ఈ ఆంజనేయులుకు. యింతవరకు ఆంజనేయులుకు అంతుపట్టని విషయం అసలు జ్యోతి ఏమైందీ అని?



సీతాపతి : పద్మావతితో చెయ్యి గలిపి మాధవరావు యింట్లో తిష్ట వేశాడు సీతాపతి. మాధవరావును మంచం ఎక్కించి ప్రియురాలితో తన యిష్టానుసారంగా కులకసాగాడు. ఏనాటికైనా ధర్మం జయిస్తుంది. అప్పుడు మరి ఈ సీతాపతికి వేదెగతి?

పాటలు

పాట 1

రచన : మోహన్‌గాంధి

పాడినవారు : జయదేవ్

నీల మేఘ శ్యామా
ఓ యినకుల సోమా
లోకాల నేలేటి రామా
గుణధామా ॥నీల॥

రతనాల ముగ్గుల్లో
గొబ్బిళ్ళ కొలుపుల్లో
నిత్య కళ్యాణము పచ్చ తోరణము
కలకాల మీకీర్తి కాపాడవయ్యా....రఘురామా ॥నీల॥

పాడి పంటల నేలి
ధరణిని కాపాడి
సిరులు సంపదలిచ్చి చల్లంగా చూడాలి
దుష్ట శిక్షణచేసి రామరాజ్యము నీరాదా....గుణధామా ॥నీల॥

పాట 2

రచన : ఆరుద్ర

పాడినవారు : సుశీల

నువ్వూ నేను ఒక యిస్తోకు
కలుపు ఖుషీగా తురుపు మణేలా
పట్టు పట్టు పట్టు అన్ని పట్టు పట్టు
కొట్టు కొట్టు కొట్టు జాక్‌పాట్ కొట్టు -

ఇంపులే యిసిపేటు
సెంపరే డైమాను
అందమే ఆటీను
కనుసైగే కళావరు
ఎంచుకో ఎంచుకో ఏ రంగులెన్ని కావాలో.... ॥నువ్వా నేను॥

గ్లాసులో మందుంది
పక్కనే చుక్కుంది
ఎందుకీ పేకాట
ఆడుకో సయ్యాట....
గెలుచుకో.... గెలుచుకో యీరేయి నన్నబ్బాయి ॥నువ్వా నేను॥

పాట 3

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం

ఉలికి పడకు ఉరిమి చూడకు నేనే నేనే
కసురుకోకు విసురుకోకు నన్నే నన్నే
నా వలపులోని విలువలన్ని -
తెలుసుకుంటావ్ నేడే.... ॥ఉలికి పడకు॥

ఓ....నిన్ను చూసిననాడె నీ నీడనై పోయాను
కలసి నడచిననాడె నా కలలు పండించుకున్నాను
చేజారి పోతావో నను బేజారు చేస్తావో
ఈ తుంటరిగాలికి నను ఒంటిగ వదిలేస్తావో..॥ఉలికిపడకు॥

....పసిమి పచ్చిక మనకై పాన్పువేసి రమ్మంది
పడుచు కోరిక నాలో పడగ సాచి ఆడింది
సైఁ అని అంటావా నా సందిట వుంటావో
పాపం పసివాడని నా ప్రేమ పంచుకుంటావో.... ॥ఉలికి పడకు॥

పాట 4 రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : బాలసుబ్రిహ్మణ్యం

ఈ నీలి నీలి ముంగురులు
అందాల మబ్బుల దొంతరలు
ఈ కురుల నీడ చాలు
ఇంకెందుకు వేరే సిరులు.... ॥ఈ నీలి నీలి॥

ఈ కురులే పగలంతా పారాడు నీడలై
ఈ కురులే రాతిరిలో నడయాడు చీకటులై
ఈ కురులేవెన్నెలలో విరబూయు కలువలై
ఇవి కురులేనా....కావు....
ఇవి కురులేనా....ఊఁహూ...
నా గుండెలోని మరులు.... .ఈ నీలి నీలి॥

నీ నుదుట యీ కురులే కదలాడు తుమ్మెదలై
నా మదిలో యీ కురులే పలికేను కోకిలలై
నీ జడలో యీ కురులే ఒదిగేను యమునలై

ఇవి కుసులేనా....కావు....

ఇవి కురులేనా....ఊఁహూఁ....

తరుణ రాగమంజరులు ॥ఈ నీలి॥

పాట 5

రచన : సి. నారాయణరెడ్డి

పాడినవారు : సుశీల

ఉలికి పడకు ఉరిమి చూడకు నేనే నేనే
విసిరి కొట్టకు విడిచి పెట్టకు నన్నే నన్నే
చెంగలువను నీ చెలియను
ఇక తెలుసుకోవోయ్ నీవే ॥ఉలికి పడకు॥

కోడికూ పేదాక నీ కౌఁగిలికు వేచియున్నాను
వేడికోరిక లెగసి నీ తోడు కోరుకున్నాను
చేయందిస్తావో - నను చేదుకుంటావో
యీ నిప్పుల నీటిలోన నిలువున ముంచేస్తావో ॥ఉలికి పడకు॥

మేని మెలికలు నిన్నే మెత్తగా చూస్తున్నాయి
తేనె సొగసులు తామే తెరలు దాటుతున్నాయి
సైఁ అని అంటావో, నా సందిట వుంటావో
ముసురేసె నా వయసు వుసురు పోసుకుంటావో ॥ఉలికి పడకు॥

పాట 6

రచన : ఆరుద్ర

పాడినవారు : సుశీల

నాకు నా వారు పండుగ చేసేరోజు
నేడు యీ నాడు నా పుట్టుక చాటేరోజు ॥నాకు నావారు॥

రోజూ విరిసే రోజా బాలకు పుట్టిన రోజే లేదు
రోజూ కూసే మైనా కూనకు పుట్టినరోజే రాదు
మనిషికే యీ వేడుక నాకు కాదీ వేడుక
ఎవరో యిస్తారీవేళ ఎదురుచూడని కానుక ॥నాకు నావారు॥

ఎండమావిలో ఎంతో చల్లని పండువెన్నెలే విరిసింది
ఎన్నడు నోచని యేదో హాయి యెందుకు గుండెలనిండింది
అన్నిటికన్నా యెక్కువ అయిన వారి మక్కువ
మరలా మరలా రానేరాదు మరువలేని యీదినం ॥నాకు నావారు॥



కాంతి ప్రింటింగు ప్రెస్, విజయవాడ-2.



ఛాయ: కె. సుఖదేవ్ కళ: వి. సూరన్న